epaper.samayamdaily.net APTEL/2006/18267

SAMAYAM

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక

తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 | సంచిక : 247 | ఎడిటర్ : విక్రం కుమార్ | శుక్రవారం 16, మే 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 8 | వెల: రూ.5

# రూ.200 కోట్లతో పర్యాటక క్షేత్రంగా కాళేశ్వరం

- మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తే గోదావరి పుష్కరాలలోపు పనుల పూర్తి
- సరస్వతి పుష్కర స్నానం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**మే 15, సమయం న్యూస్, వరంగల్:** దక్షిణ కాశీగా గొప్ప చరిత్ర కలిగిన కాళేశ్వరానికి రూ.200 కోట్లు కేటాయించి ప్రముఖ పర్యాటక క్షేత్రంగా మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి సురేఖ, శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌లు దేవాలయ అభివృద్ధికి మాస్టర్‌ప్లాన్ సిద్ధం చేస్తే 2027లో జరిగే గోదావరి పుష్కరాలలోపు పనులన్నీ పూర్తి చేస్తామని, పనులకు గ్రీన్ ఛానెల్‌లో నిధులిస్తామని తెలిపారు. ఇక్కడ సరస్వతి నది పుష్కర స్నానం ఆచరించడం తనకు దక్కిన గొప్ప గౌరవమన్నారు. రానున్న మూడేళ్లలో గోదావరి, కృష్ణా నది పుష్కరాలతో పాటు మేడారం జాతరను ఘనంగా నిర్వహిస్తామని ఉద్ఘాటించారు. పుష్కర స్నానం ఆచరించడానికి గురువారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖతో కలిసి హెలికాప్టర్‌లో ఆయన కాళేశ్వరం చేరుకున్నారు. నది ఒడ్డున ఏర్పాటు చేసిన సరస్వతి విగ్రహాన్ని మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆవిష్కరించారు. సీఎం, ఇతర ప్రజాప్రతినిధులకు అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. సహచర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి శ్రీ కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి వార్లను, సరస్వతి దేవిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు. అక్కడే ఉన్న మాధవానంద


తరువాయి 2లో



## శాంతికోసం భారత్‌తో చర్చలకు సిద్ధం : పాక్

- కశ్మీర్‌నూ చేర్చాలన్న షెహబాజ్

ఇస్లామాబాద్: భారత్‌తో చర్చలకు పాక్ సంసిద్ధత వ్యక్తం చేసింది. శాంతి కోసం దీనిని ప్రతిపాదిస్తున్నామని, అయితే కశ్మీర్ అంశం కూడా చర్చల్లో చేర్చాలనేది తమ షరతు అని పాక్ ప్రధాని



2లో

## గుట్టపై బుట్టబొమ్మలు



- ‘ఇక్కత్’తో మెరిసిన ముద్దుగుమ్మలు

**మే 15, సమయం న్యూస్ :** ఆధ్యాత్మిక నగరి యాదగిరిగుట్టలో.. భౌగోళిక గుర్తింపు పొందిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాల ప్రాంగణంలో ‘ప్రపంచ సుందరి’ పోటీదారులు గురువారం సందడి చేశారు. స్వర్ణతాపడంతో మెరుస్తున్న యాదాద్రీశుడి గోపురాలు.. కృష్ణశిలతో చేసిన ఆలయ ప్రాకారాలు.. స్తంభోద్భవుడి చారిత్రక.. ఆధ్యాత్మిక వైభవాలను ఆసక్తిగా తిలకించారు. సంప్రదాయ పట్టుపరికిణీలు, పట్టుచీరలు ధరించి.. నుదుటన తిలకం దిద్దుకుని.. లయబద్ధంగా నడుస్తూ అఖండదీపం వెలిగించారు. ఆలయ అర్చకులు నర్సింహామూర్తి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

తరువాయి 2లో

## లైసెన్స్‌డ్ సర్వే అభ్యర్థులకు రేపటి నుంచి దరఖాస్తులు

- 5 వేల మందిని తీసుకుంటాం..
- మంత్రి పొంగులేటి వెల్లడి

**మే 15, సమయం న్యూస్, హైదరాబాద్:** కర్ణాటకలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వే విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రెవెన్యూ, గృహనిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మొత్తం 5 వేల మంది సర్వేయర్లను ఈ విధానంలో తీసుకుంటామని, ఈ నెల 17 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ సర్వే అకాడమీలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సర్వే విధానంపై గురువారం సంబంధిత

తరువాయి 2లో





## గాజాను ... అమెరికా తీసుకోవాలి

- దాన్ని స్వేచ్ఛా మండలంగా ప్రకటించాలి
- పశ్చిమాసియా పర్యటనలో ట్రంప్

**మే 15, సమయం న్యూస్, దోహా:** పశ్చిమాసియా పర్యటనలో ఉన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. గాజాకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గాజాలోని పాలస్తీనియన్లు ఖాళీ చేయాలని గతంలో ప్రతిపాదించిన ట్రంప్ గురువారం గాజాను అమెరికా ఆధీనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ‘‘గాజా ఫొటోలను చూశాను. అక్కడ ఒక్క భవనమూ లేదు. అన్నీ కుప్పకూలాయి. ఆ శిథిలాల కిందే ప్రజలు ఉంటున్నారు. ఇది అంగీకారయోగ్యం కాదు. గాజాను అమెరికా తీసుకోవాలని



అనుకుంటున్నాను. స్వేచ్ఛా మండలంగా దాన్ని మలచాలి. గాజాకు సంబంధించిw

తరువాయి 2లో

## రూ.33,000 కోట్ల పెట్టుబడులు



- రాష్ట్రంలో 34 వేల మందికి ఉపాధి
- సీఎం అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం
- 19 ప్రాజెక్టులకు ఆమోదం

అమరావతి: ఇంధన, పర్యాటక, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో రూ.33,720 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు దిగ్గజ సంస్థలు

తరువాయి 2లో

## ఏపీలో ఉద్యోగుల బదిలీలకు ఆమోదం

- నేటి నుంచి జూన్ 2 వరకు నిషేధం సడలింపు
- ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన వారికి మార్పు తప్పనిసరి
- ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రాధాన్యం
- మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

2లో



# రూ.33,000 కోట్ల పెట్టుబడులు

(మొదటిపేజీ తరువాయి)

ముందుకొచ్చాయని ప్రభుత్వం పేర్కొంది. 19 ప్రాజెక్టుల ఏర్పాటుకు కుదుర్చుకున్న ఒప్పందాల ద్వారా 34,621 మందికి ఉపాధి లభించనుందని తెలిపింది. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఏటీసీ టైర్స్, వింగ్‌టెక్ మొబైల్స్, డైకిన్ వంటి దిగ్గజ సంస్థలతో పాటు వివిధ సంస్థల నుంచి అందిన పెట్టుబడుల ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సచివాలయంలో గురువారం సమావేశమైంది. సీఎం మాట్లాడుతూ.. 'వైకాపా ప్రభుత్వ విధానాలతో రాష్ట్రం పెట్టుబడిదారుల విశ్వాసాన్ని కోల్పోయింది. పారిశ్రామికవేత్తలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ 11 నెలల్లోనే ఆరు సార్లు ఎస్ఐపీబీ సమావేశాలు నిర్వహించాం. మొత్తం 76 ప్రాజెక్టులకు సంబంధించి రూ.4,95,796 కోట్ల పెట్టుబడులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వాటి ద్వారా 4,50,934 మందికి ఉపాధి లభించనుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న వెంటనే ప్రాజెక్టు ఏర్పాటు పనులను ప్రారంభిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని సంస్థలకు శంకుస్థాపన చేశాం. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలే పెట్టుబడుల ఆకర్షణకు ప్రధాన కారణం' అని పేర్కొన్నారు. కొన్నిచోట్ల వ్యవసాయ వ్యర్థాలను తగలబెడుతున్నారని, దీన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అగ్రికల్చర్ వేస్ట్‌ను వినియోగించుకుని సర్క్యులర్ ఎకానమీగా మార్చే పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని అందించాలని సీఎం పేర్కొన్నారు.

*** డాష్‌బోర్డు ద్వారా పనుల పురోగతి పర్యవేక్షణ**

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్న సంస్థలతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తుండాలని అధికారులకు సీఎం సూచించారు. 'ప్రాజెక్టుల శంకుస్థాపన నుంచి ప్రారంభోత్సవం వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి. వాటి పురోగతిని సమీక్షించాలి. పనుల స్థితిగతులను తెలుసుకునేందుకు డాష్ బోర్డ్ తీసుకురావాలి. పెట్టుబడులతో పాటు వచ్చిన ఉద్యోగాల వివరాలతో పోర్టల్ ఏర్పాటు చేయాలి. ఇకపై నిర్వహించే ఎస్ఐపీబీ సమావేశాల్లో కొత్త పెట్టుబడులకు ఆమోదం తెలపడంతో పాటు గతంలో ఒప్పందాలు కుదుర్చుకున్న ప్రాజెక్టుల పురోగతిని వివరించాలి' అని సీఎం ఆదేశించారు.

**కారవాన్స్ పాలసీ తీసుకొస్తాం**

పర్యాటకులను ఆకర్షించేందుకు కారవాన్స్ పాలసీ సిద్ధం చేయాలని చంద్రబాబు సూచించారు. 'దేవాలయాలకు వచ్చేవారికి ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలి. రాష్ట్రంలో రద్దీగా ఉండే 21 దేవాలయాల్లో వసతి సౌకర్యాలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. టెంట్లు (గుడారాలు) ఏర్పాటు చేసి వసతి కల్పించే ప్రాజెక్టులను ప్రారంభించాలి. పర్యాటక రంగంలో హోటళ్లు, గదుల కొరత అధిగమించేందుకు 50 వేల గదులు అందుబాటులోకి తీసుకురావాలన్నది లక్ష్యం. గదుల ధరలు అందుబాటులో ఉంటే పర్యాటకులు ఆయా ప్రాంతాల్లో బస చేస్తారు. గోదావరి, కృష్ణా నదుల వద్ద నిర్వహిస్తున్న హారతుల కార్యక్రమాలకు ఆధ్యాత్మిక శోభ పెంచే చర్యలు చేపట్టాలి' అని సీఎం సూచించారు.

# ఏపీలో ఉద్యోగుల బదిలీలకు ఆమోదం

అమరావతి : రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ఈనెల 16 నుంచి జూన్ 2 వరకు బదిలీలపై నిషేధాన్ని సడలిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి మార్గదర్శకాలు జారీచేసింది. జూన్ 3 నుంచి బదిలీలపై మళ్లీ నిషేధం అమల్లోకి వస్తుందని ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పియూష్ కుమార్ పేర్కొన్నారు. ఈ నెలాఖరుకు ఒకేచోట ఐదేళ్లు పనిచేసిన ఉద్యోగులు తప్పనిసరిగా బదిలీ అవుతారు. ఐదేళ్లు పూర్తికాని ఉద్యోగులు కూడా అభ్యర్థనపై బదిలీకి అర్హులు. అలాగే 2026 మే 31లోపు రిటైర్ అయ్యే వారికి బదిలీ ఉండదు. వారిని విజ్ఞప్తిపై లేదా పరిపాలన కారణాలతో బదిలీ చేయొచ్చు.

* బదిలీ కోసం ఒక స్టేషన్‌లో అన్ని కేడర్లలో పనిచేసిన కాలాన్ని పరిగణిస్తారు. స్టేషన్ అంటే ఉద్యోగి పనిచేసిన నగరం, పట్టణం, గ్రామంగా పరిగణిస్తారు. అంతేగానీ కార్యాలయం, సంస్థను పరిగణనలోకి తీసుకోరు.
* బదిలీల్లో దృష్టి సమస్యలు ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
* మానసిక వైకల్యమున్న పిల్లలు ఉన్న ఉద్యోగులు.. సంబంధిత వైద్య సదుపాయాలున్న స్టేషన్‌కు బదిలీ అడిగితే ప్రాధాన్యమిస్తారు.
* గిరిజన ప్రాంతాల్లో రెండేళ్లకుపైగా పనిచేసిన వారికి, 40 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న వారికి ప్రాధాన్యం ఉంటుంది.
* ఉద్యోగి, భాగస్వామి, వారిపై ఆధారపడిన పిల్లల్లో ఎవరికైనా క్యాన్సర్, ఓపెన్ హార్ట్ సర్జరీ, న్యూరోసర్జరీ, కిడ్నీ మార్పిడి వంటి దీర్ఘకాలిక వ్యాధులుంటే.. ఆ వైద్య సదుపాయాలున్న చోటుకు బదిలీకి ప్రాధాన్యం ఇస్తారు.
* కారుణ్య నియామకం కింద నియమితులైన వితంతు మహిళా ఉద్యోగులకు బదిలీల్లో ప్రాధాన్యం ఇస్తారు.
* తొలుత ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీల భర్తీ
* నోటిఫైడ్ ఏజెన్సీ ప్రాంతాల్లోని ఖాళీలను మొదట భర్తీ చేయాలి. ఆ తర్వాత నాన్‌ఐటీడీఏ ప్రాంతాల్లోని పోస్టులు నింపాలి.
* ఐటీడీఏ ప్రాంతాలతోపాటు మారుమూల, వెనకబడిన ప్రాంతాల్లోని ఎక్కువ ఖాళీలున్న ప్రాంతాలకు బదిలీల్లో ప్రాధాన్యం ఇవ్వాలి.
* ఐటీడీఏ ప్రాంతాల్లోని లోకల్, జోనల్ కేడర్లలో పనిచేసే ఉద్యోగుల్లో రెండేళ్లకు పైగా పనిచేసిన వారు.. ఎంపిక చేసుకున్న స్టేషన్‌కు బదిలీ చేయొచ్చు.

**50 ఏళ్లలోపు వారే ఏజెన్సీకి**

* ఏజెన్సీ ప్రాంతాల్లో 50 ఏళ్లలోపు వారినే నియమించాలి.
* ఐటీడీఏ ప్రాంతాల్లో ఇప్పటి వరకు పనిచేయని వారిని, మైదాన ప్రాంతాల్లో వాళ్లు పనిచేసిన కాలాన్ని డిసెండింగ్ ఆర్డర్‌లో పరిగణనలోకి తీసుకొని బదిలీ చేయాలి.
* ఐటీడీఏ ప్రాంతం నుంచి బదిలీ అయిన వారి స్థానంలో.. బదిలీపై వచ్చే అధికారి రిపోర్ట్ చేసిన తర్వాతే వారిని రిలీవ్ చేస్తారు.
* నాన్ ఐటీడీఏ ప్రాంతం నుంచి ఐటీడీఏ ప్రాంతంలో పోస్టింగ్ పొందిన ఉద్యోగులు గడువులోపు రిపోర్ట్ చేయాలి. అలా చేయకపోతే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు.

**ఉద్యోగ సంఘాల నేతలకు మూడు టెర్మ్‌ల అవకాశం**

* గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలకు సంబంధించి రాష్ట్ర, జిల్లా, డివిజన్/మండల స్థాయిలో ఆఫీస్ బేరర్లకు మూడు టెర్మ్‌లు పూర్తయ్యేవరకు కానీ, ఒకే స్టేషన్‌లో 9 ఏళ్లు పూర్తయ్యే వరకు కానీ బదిలీ చేయకూడదు.
* తాలూకా, జిల్లా స్థాయిలో గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాల ఆఫీస్ బేరర్ల జాబితా సంబంధిత కలెక్టర్ ద్వారా హెచ్‌వోడీకి పంపాలి.
* రాష్ట్రసంఘం జాబితాను జీఏడీ ద్వారా మాత్రమే రాష్ట్రస్థాయి హెచ్‌వోడీకి పంపాలి.

**ఇదీ నియమావళి..**

* అన్ని బదిలీలు సంబంధిత విభాగాల విధానాలు, నియామకాలను అనుసరించి నిర్వహిస్తారు.
* జిల్లా, జోనల్, మల్టీజోనల్ కేడర్లలోని ఉద్యోగుల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి ఉమ్మడి జిల్లాలు, జోన్‌లు, మల్టీ జోన్‌లను మాత్రమే యూనిట్‌గా పరిగణిస్తారు.
* ప్రతి శాఖలో బదిలీల కోసం అంతర్గత కమిటీలను ఏర్పాటు చేసి, అభ్యర్థనలు పరిశీలించి.. ఉన్నతాధికారికి తగిన సిఫార్సులు చేయాలి.
* బదిలీ ప్రక్రియకు ఆయా విభాగాధిపతులే పూర్తి బాధ్యులు. పారదర్శకంగా, నిర్దేశిత కాలపరిమితిలోగా వివాదాలు, ఫిర్యాదులకు తావు లేకుండా చేయాల్సిన బాధ్యత వారిదే. మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే తీవ్రంగా పరిగణిస్తారు.

**పదోన్నతిపై బదిలీ తప్పనిసరి**

* పదోన్నతిపై ఉద్యోగులు తప్పనిసరిగా ప్రస్తుత స్థానం నుంచి బదిలీ అవుతారు. ఒకవేళ ఇతర ప్రాంతాల్లో పదోన్నతి పోస్టు లేకపోతే మాత్రమే ప్రస్తుత స్థానంలో కొనసాగుతారు.
* దృష్టి సమస్యలు ఉన్న ఉద్యోగులను బదిలీ నుంచి మినహాయిస్తారు. వాళ్లే బదిలీ కోరితే, సాధ్యమైనంత వరకు వారు ఎంపిక చేసుకున్నచోట ఖాళీ ఉంటే అవకాశం కల్పించవచ్చు.
* దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులైతే.. వారిని ఒకేచోట లేదా దగ్గరగా ఉండేచోట్ల నియమించేలా చూడాలి.

# 'తీస్తా ప్రహార్' పేరుతో భారత్ భారీ విన్యాసాలు

దిల్లీ: పశ్చిమ బెంగాల్‌లోని తీస్తా ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో 'తీస్తా ప్రహార్' పేరుతో భారత సైన్యం భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. నదీ తీర ప్రాంతంలో యుద్ధం సంభవిస్తే ఎలా ఎదుర్కోవాలి.. శత్రువు వ్యూహాలను ఎలా ధ్వంసం చేయాలన్న దానిపై కసరత్తు చేసింది. ఆయుధ రవాణా, సైనికుల మధ్య సమన్వయం తదితర అంశాలను క్షేత్ర స్థాయిలో పరీక్షించింది. ఇటీవల భారత సైన్యంలోకి అత్యాధునిక సాంకేతిక వ్యవస్థ, ఆయుధాలు వచ్చి చేరిన క్రమంలో వాటిని వినియోగించడం, సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలపై ఈ విన్యాసాల్లో ప్రధానంగా దృష్టి సారించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనప్పుడు ఎలా వ్యవహరించాలన్న దానిపై కసరత్తు చేసింది. శత్రువుల నుంచి పొంచి ఉన్న ప్రమాదాన్ని పసిగట్టి అప్పటికప్పుడు ఎలా వ్యవహరించాలన్న



దానిపై డ్రిల్స్ నిర్వహించింది. దీనిపై భారత సైన్యం.. ఓ వీడియోను విడుదల చేసింది.

# పుల్వామాలో ముగ్గురు ఉగ్రవాదుల హతం



శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ముగ్గురు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. త్రాల్ ప్రాంతంలో జరిగిన ఎదురు కాల్పుల్లో జైషే మహమ్మద్ ఉగ్ర ముఠాకు చెందిన ముష్కరులను సైన్యం హతమార్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఉగ్రవాదులు నక్కి ఉన్నారన్న నిఘా సమాచారంతో నదిర్ గ్రామంలో గురువారం సైన్యం తనిఖీలు చేపట్టింది. ఈ క్రమంలోనే భద్రతా దళాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇది ఎన్‌కౌంటర్‌కు దారి తీయడంతో.. ఆసిఫ్ అహ్మద్ షేక్, ఆమిర్ నజీర్ వానీ, యావర్ అహ్మద్ భట్ అనే ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. వీరంతా పుల్వామా ప్రాంతానికి చెందినవారే కావడం గమనార్హం. ఆమిర్ నజీర్ వానీ ఎదురు కాల్పులకు కొద్ది సేపటి ముందే తన కుటుంబ సభ్యులతో మాట్లాడిన వీడియో కాల్ రికార్డింగ్ సైతం బయటకు వచ్చింది. సైన్యం ఎదుట లొంగిపోవాలని తల్లి, తన సోదరి అతడిని ప్రాధేయపడినట్లు వీడియోలో ఉంది.

## రూ.200 కోట్లతో పర్యాటక క్షేత్రంగా కాళేశ్వరం



(మొదటిపేజీ తరువాయి)

సరస్వతితో సీఎం కాసేపు ముచ్చటించారు. ఈ పుష్కరాల్లో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహాహారతిని తిలకించి పరవశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

**పుష్కరాలు నిర్వహించడం నా అదృష్టం**

''నదులు నాగరికతకు ఆనవాళ్లే కాకుండా వాటిని దేవతలుగా భావిస్తారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం తొలిసారి వచ్చిన సరస్వతి పుష్కరాలివి. ప్రభుత్వం ఇక్కడకు వస్తున్న భక్తులకు మౌలిక వసతులు కల్పిస్తోంది. పుష్కర స్నానం చేస్తే ముక్తి కలుగుతుంది. రానున్న మూడేళ్లలో ప్రముఖ నదుల పుష్కరాలను నిర్వహించడం నాకు దక్కుతున్న అదృష్టంగా భావిస్తున్నా. వాటిని ఘనంగా నిర్వహించేందుకు ఈ పుష్కరాలే పునాది.

**మంత్రి శ్రీధర్‌బాబు పాత్ర కీలకం**

కాళేశ్వర క్షేత్రం కొలువై ఉన్న మంథని నియోజకవర్గానికి గొప్ప చరిత్ర ఉంది. దేశ ప్రధాని పదవిని అధిష్ఠించిన పీవీ నరసింహారావు ఇక్కడి నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఆయన వారసుడిగా అడుగుపెట్టిన శ్రీపాదరావు అసెంబ్లీలో స్పీకర్‌గా ఉండి సభను హుందాగా నడిపారు. ఆయన గొప్పతనాన్ని ఇటీవల దావోస్‌లో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం అభినందించి ఆనాటి జ్ఞాపకాలను, నాతో, శ్రీధర్‌బాబుతో పంచుకున్నారు. ఆయన్ను కోల్పోవడం దురదృష్టం. మూడో తరం వారసుడిగా శ్రీధర్‌బాబు రాజకీయాల్లోకి వచ్చారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 16, 17 నెలల్లో ఆయన హయాంలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలను తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం. మంథని ప్రజల ప్రతిష్ఠ పెంచే విధంగా ఆయన పనిచేస్తున్నారు. ఆయన లాంటి నాయకుడు ఉండటం మీ అదృష్టం'' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## గుట్టపై బుట్టబొమ్మలు

(మొదటిపేజీ తరువాయి)

మిస్‌వరల్డ్ పోటీదారుల యాదగిరిగుట్ట, పోచంపల్లి పర్యటన గురువారం ఆహ్లాదంగా సాగింది. ఆఫ్రికా, కరేబియన్ దేశాలకు చెందిన సుందరీమణులు హైదరాబాద్ నుంచి పర్యాటక శాఖ ప్రత్యేక బస్సుల్లో గురువారం సాయంత్రం 5 గంటలకు యాదగిరిగుట్టకు చేరుకున్నారు. ఇక్కడ ప్రోటోకాల్ అతిథిగృహంలో ప్రొజెక్టర్ ద్వారా ఆలయ విశిష్టతను దేవస్థాన వైస్‌ఛైర్మన్ కిషన్‌రావు వారికి వివరించారు. తర్వాత సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబైన పోటీదారులు.. కోలాటం, సంప్రదాయ భజన, శాస్త్రీయ నృత్యాల మధ్య తూర్పు రాజగోపురం చేరుకుని ఆగ్నేయంలో ఉన్న ఆలయ గోపురాలు, స్వర్ణతాపడం, ప్రాకారాల వద్ద ఫొటో షూట్‌లో పాల్గొన్నారు. తూర్పు మహాగోపురం వద్ద వేద పండితులు స్వాగతం పలకగా ఆలయంలోకి ప్రవేశించారు. అఖండ దీప మండపాన్ని చేరుకుని దీపారాధన చేశారు. సుందరీమణులకు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అర్చకులు, అధికారులు సాదర ఆహ్వానం పలికారు. అనంతరం సుందరీమణులను ఆలయంలోకి తీసుకెళ్లి స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు మహాఆశీర్వచనం ఇచ్చి ప్రసాదాలు, శ్రీలక్ష్మీనరసింహస్వామి ప్రతిమలు, జ్ఞాపికలు అందించారు.

*** ఆలయ శిల్పకళా సంపదకు ముగ్ధులై**

కృష్ణశిలతో నిర్మించిన యాదాద్రీశుని గోపురాలు, ఆలయ ప్రాకారాలు, దేవాలయ సన్నిధి, శిల్పకళా నైపుణ్యాలు చూసి సుందరీమణులు మంత్రముగ్ధులై తమ సెల్‌ఫోన్‌లలో చిత్రాలుగా బంధించారు. గోపురాలు, శిల్పాలు కనిపించే విధంగా చిత్రాలు దిగారు. అధికారులు, సిబ్బందితో కలిసి బృంద చిత్రాలు దిగి మురిసిపోయారు. ఆలయంలో మహిళలు భక్తిప్రపత్తులతో కోలాట నృత్యాలు చేస్తుంటే.. అందగత్తెలూ పాల్గొని లయబద్ధంగా కోలలు కలుపుతూ నృత్యాలు చేసి అలరించారు. రెండు చేతులు జోడించి నమస్కారం.. బాగున్నారా..! అంటూ చిరునవ్వుతో వారు పలకరిస్తుంటే స్థానికులు ఆశ్చర్యచకితులయ్యారు. 'దేవస్థానంలో నిర్వహించిన పూజలు, ఏకశిలతో చేసిన ఆలయ శిల్ప సంపద బాగుంది. వీలైతే మరోసారి వస్తాం' అని పలువురు పోటీదారులు ఉత్సాహంగా చెప్పారు. అనంతరం రాత్రి 7.15 గంటల సమయంలో ప్రత్యేక బస్సుల్లో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.

## శాంతికోసం భారత్‌తో చర్చలకు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

షెహబాజ్ షరీఫ్ చెప్పారు. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్సులో కామ్రా వైమానిక స్థావరాన్ని గురువారం సందర్శించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలు ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగాలని, వాటిని తమ నుంచి విడదీయలేరని భారత్ పదేపదే స్పష్టం చేస్తున్నా ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

## లైసెన్స్‌డ్ సర్వే అభ్యర్థులకు రేపటి నుంచి దరఖాస్తులు

(మొదటిపేజీ తరువాయి)

శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ''రాష్ట్రంలో శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం. రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాప్‌ను తప్పనిసరి చేశాం. ఈ విధానం అమలు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. మండలాల్లో భూలావాదేవీలు, భూ విస్తీర్ణాన్ని బట్టి సర్వేయర్లను నియమించాలి. కర్ణాటకలో 20 ఏళ్ల క్రితం నియమితులైన సర్వేయర్లు కొనసాగుతూనే ఉన్నారు. రాష్ట్రంలో కూడా అదే విధానాన్ని అవలంబించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి'' అని మంత్రి వివరించారు.

## గాజాను అమెరికా తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

నాకు మంచి ఆలోచనలు ఉన్నాయి'' అని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్‌తో జరుగుతున్న అణుచర్చలకు సంబంధించి కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చితో జరుగుతున్న చర్చలు దీర్ఘకాల శాంతిని సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా చేసిన ప్రతిపాదనకు ఇరాన్ దాదాపు అంగీకరించిందన్నట్లు వ్యాఖ్యలు చేశారు. మరోవైపు గాజాలో మరణ మృదంగం మోగుతూనే ఉంది. ఖాన్‌యూనిస్‌పై ఇజ్రాయెల్ నిర్వహించిన వైమానిక దాడుల్లో 54 మంది ప్రాణాలు కోల్పోయారు.



## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట,మే, 15(సమయం న్యూస్) : అంబర్ పేట నియోజకవర్గం బాగ్ అంబర్ పేట డివిజన్ లో సాయి మధుర నగర్ చౌరస్తా స్ట్రీట్ నెంబర్ 1 వద్ద నూతన సిసి రోడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్. గురువారం స్థానిక కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి అధికారులు వాటర్ వర్క్స్ డీజీఎం విష్ణువర్ధన్ రావు గారు, ఏఈ మాజీద్ గారు, డిఈ ప్రశాంతి గారు, స్ట్రీట్ లైట్స్ ఏఈ సౌమ్య గారు, వర్క్ ఇన్స్పెక్టర్ రవి అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు బి వెంకట రెడ్డి గారు, డివిజన్ ప్రెసిడెంట్ సి.హెచ్. చంద్రమోహన్, శ్రీరాములు, జై.బాల్ రాజ్, కెంచే మహేష్, అఫ్రోజ్ పటేల్, కే.నర్సింగ్, మిరియాల రవీందర్, రమేష్నాయక్, శివ, చంద్రశేఖర్ గౌడ్, ఆర్.బి.ఐ రమేష్, గోవింద అర్జున్, సంతోష్, అర్జున్, ఇతర నాయకులు మరియు బస్తీ వాసులు పాల్గొనడం జరిగింది.




## వేసవి సెలవుల్లో పిల్లలు ఆడుకోవడానికి క్రీడా పరికరాలు పంపిణీ చేసిన సిద్ధార్థ ముదిరాజ్

అంబర్ పేట, మే,15(సమయం న్యూస్) : అంబర్ పేట డివిజన్ పరిధిలో విద్యార్థులు వేసవి సెలవుల్లో క్రీడాల్లో నైపుణ్యం పెంపొందించుకోవడానికి క్రీడా పరికరాలు పంపిణీ చేసిన అంబర్ పేట్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిద్ధార్ధ ముదిరాజ్. తన కార్యాలయం వద్ద పిల్లలకు క్రికెట్ బ్యాట్లు, వికెట్లు, బంతులు, షెటిల్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రంలో బిఆర్ఎస్ నాయకులు నజయ్ ముదిరాజ్, ఆకుల మల్లేష్, నరేంద్ర ముదిరాజ్, బొట్టు మహేష్గౌడ్, దశరథ్, సురేష్ ముదిరాజ్, అహ్మద్, కాశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ బాధిత కుటుంబానికి అండగా సీఎం శ్రీ రేవంత్ రెడ్డి

* **చికిత్సకు రూ.12 లక్షలు అందజేత**

హైదరాబాద్: క్యాన్సర్ బారిన పడిన వ్యక్తి చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి అండగా నిలిచారు. సిద్దిపేటకు చెందిన సిరిసిల్ల సాయి చరణ్ (35) అక్యూర్డ్ మైలాయిడ్ లుకేమియా (బ్లడ్ క్యాన్సర్) బారిన పడ్డారు. ఆయనకు భార్య లక్ష్మిప్రసన్న, కుమార్తెలు లక్ష్మి సుసజ్ఞ (6), స్మయ (2 నెలలు), తల్లిదండ్రులు రాము, సునీత ఉన్నారు. ఇంటికి ఆధారమైన సాయిచరణ్ క్యాన్సర్ బారినపడడంతో అతని చికిత్సకు కుటుంబ సభ్యులు సిద్దిపేట మండలం ఎన్సాన్పల్లిలోని తమ ఇంటిని విక్రయించారు. అయినప్పటికీ చికిత్సకు అవసరమైనంత డబ్బులు సరిపోకపోవడంతో వారు ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డిని గతంలో కలిసి తమ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. చలించిన ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి సాయిచరణ్ చికిత్సకు రూ.5 లక్షలు మంజూరు చేశారు. దాంతో హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో సాయిచరణ్కు స్టెమ్ సెల్ ట్రాన్స్ప్లాంటేషన్ పూర్తయింది. చికిత్సకు అదనంగా వ్యయమైన మరో రూ.7 లక్షలను సీఎంఆర్ఎఫ్ ద్వారా అందించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశించడంతో ఆ మొత్తాన్ని అధికారులు అందజేశారు. చికిత్స చేయించుకున్న సాయిచరణ్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయానికి వచ్చి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ధైర్యంగా ఉండాలని సీఎం సాయిచరణ్కు సూచించారు.

# తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

* **వేసవి సెలవుల్లో విద్యార్థులకు నైతిక విలువలు బోధించడం హర్షణీయం**
* **మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15(సమయం న్యూస్): తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువు సంస్కారం మంచిని మానవతా విలువలు నేర్పాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతుల్లో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి ముస్లిం




స్త్రీ పురుషులు తప్పనిసరిగా జ్ఞానాన్ని ఆర్జించాలని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని పేర్కొన్నారు. చదువు అంటే డిగ్రీ పట్టా మార్కుల పత్రం కాదని చదువు చక్కని సంస్కారం ఉత్తమ నైతిక విలువలు కలిగిన మంచి మనిషిగా జీవించే మార్గం చూపాలని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా కన్న తల్లితండ్రులను జ్ఞానాన్ని నేర్పే గురువులను గౌరవించటం నేర్చుకోవాలి అన్నారు. పూర్వం గురుకులాల్లో ఉత్తమ కుటుంబ విలువలు సమాజం పట్ల బాధ్యత కలిగి జీవించడం నేర్పేవారని నేడు విద్యా వ్యాపార వస్తువుగా మారిపోయిందని మంచి నడవడిక నేర్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఈ తరుణంలో యస్.ఐ.ఓ ఇలా వేసవి శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి విద్యార్థులకు నైతిక విలువలు బోధించడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐఓ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, ముర్తజా తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని

# దర్శించుకున్న ప్రపంచ సుందరీమణులు

* **అఖండ దీపారాధన మండపంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమానికి హాజరు**
* **ప్రపంచ సుందరి పోటీదారుల పర్యటనతో కట్టుదిట్టమైన భద్రత**
* **పోచంపల్లిని సందర్శించిన 25 ఆఫ్రికా దేశాల మిస్ వరల్డ్ పోటీదారులు**

భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని గురువారం సాయంత్రం మిస్ వరల్డ్ పోటీదారులు దర్శించుకున్నారు. ఆలయ అతిథి గృహం నుంచి ప్రత్యేక బ్యాటరీ వాహనాల్లో కొండపైకి చేరుకున్న ఈ సుందరీమణులు,



అఖండ దీపారాధన మండపంలో జరిగిన జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కుటుంబ సభ్యులు, జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి (ఏఈవో) భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. సుందరీమణుల పర్యటన సందర్భంగా అక్టోపస్, తెలంగాణ స్పెషల్ పోలీస్ దళాలు, ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

* **పోచంపల్లిలో ఇక్కత్ కళావైభవం**

మరోవైపు, టూరిజం విలేజ్గా ప్రసిద్ధి చెందిన పోచంపల్లిని ఆఫ్రికా ఖండంలోని 25 దేశాలకు చెందిన మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించారు. గ్రామానికి విచ్చేసిన ఈ విదేశీ అతిథులకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇక్కత్ చీరల విశిష్టతను, వాటి తయారీ విధానాన్ని సుందరీమణులు ఆసక్తిగా పరిశీలించారు. అంతేకాకుండా, కొందరు పోటీదారులు స్వయంగా మగ్గంపై చీరలు నేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటన ద్వారా పోచంపల్లి చేనేత కళ అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది.

## భూభారతి సదస్సుల్లో

# స్వీకరించిన భూ సమస్యలు పరిష్కరించాలి

* **ఈనెల 16న కుంటాలలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పర్యటన**
* **జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్**

కుంటాల మే 15(సమయం న్యూస్) : భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి గ్రామ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల్ని వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని భూభారతి రెవెన్యూ సదస్సులకు పైలట్ మండలంగా ప్రభుత్వం ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ నెల 16న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుంటాల మండలంలో జరగనున్న భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొననున్నట్టు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులు, ఆన్లైన్ ప్రక్రియ, సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలపై కలెక్టర్ అధికారులు నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు దరఖాస్తు చేసిన సమస్యల



పరిష్కారానికి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని, నూతన భూభారతి చట్టం మేరకు సమస్యలు తక్షణమే పరిష్కరించాల్సిందిగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్లు కమల్ సింగ్, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, ఎజాజ్ అహ్మద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుశిక్షితులైన వైద్యులుగా తయారు కావాలి

* **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు.**

వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం గర్వకారణమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గురువారం ఆయన నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చారు. ముందుగా నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించగా.. కళాశాల వద్ద సీ.ఎస్ రామకృష్ణారావుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. తర్వాత పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులతో సీఎస్ ఇంట్రాక్ట్ అవుతూ కళాశాలలో చదువు



కోవడం ఎలా అనిపిస్తుందని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ఉమ్మడి పాలమూరు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, పాలమూరు జిల్లాలో 1996 లో పని చేశానని తెలిపారు. జిల్లాలో రెండు పెద్ద నదులు కృష్ణా, తుంగభద్ర ఉన్నాయని, జిల్లాకు వెనుక బడిన జిల్లాగా పేరు ఉండేదని చెప్పారు. పాలమూరు జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఈ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ముందున్నారన్నారు. చివరగా ఏర్పడిన జిల్లా కాబట్టి సమస్యలు ఉంటాయని కానీ వాటిని అధిగమించి ముందుకు వెళ్లాలన్నారు. ఇంత చక్కటి మెడికల్ కళాశాలలో అన్ని వసతి సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రుల కలను నెరవేర్చాలని సూచించారు. కళాశాల నుంచి సుశిక్షితులైన వైద్యులుగా తయారై ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మెరుగైన సేవలు అందించినప్పుడే వృత్తి కి న్యాయం చేసిన వాళ్లం అవుతాం అన్నారు. 34 ఎకరాలలో ఉన్న మెడికల్ కళాశాలలో నర్సింగ్, ఎం సి హెచ్, హాస్టల్స్ నిర్మాణం తర్వాత ఇదో మెడికల్ సిటీగా మారుతుందని చెప్పారు. ఈ కళాశాలలో వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో ఎక్కడికి వెళ్లి పని చేసినా నారాయణ పేట మెడికల్ కళాశాలలో చదువుకున్నాం అని గర్వంగా చెప్పుకునే విధంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం సీ ఎస్ రామకృష్ణారావు కళాశాల కాన్ఫరెన్స్ హాల్ లో కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహణ, ఇతర వసతి సౌకర్యాల గురించి చర్చించారు. నర్సింగ్ కళాశాల, ఎంసిఎచ్ నిర్మాణాల ను త్వరగా ప్రారంభించాలని టి జి ఎం ఎస్ ఐ డి సి అధికారులను ఆదేశించారు. వాటితో పాటు సిసి రోడ్లు, పార్కింగ్, మార్చురీ, పరికరాలు, ఇతర అదనపు భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ప్రభుత్వం హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, నారాయణ పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోని మిగతా కళాశాలలకు ఒక మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ మెడికల్ కళాశాల డెమోగ్రఫీని ప్రజెంట్ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, టిజీ ఎం ఎస్ ఐ డి సి సీ. ఈ. దేవేందర్, ఈ ఈ రవీందర్, డీ. ఈ. కృష్ణమూర్తి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.



## మెప్మా రుణాల అవినీతిలో అధికారులదే కీలకపాత్ర

* **రుణాల పేరుతో అమాయక మహిళలను మోసం చేశారు**
* **బ్యాంకు అధికారుల పాత్ర కూడా ఉంది**
* **5 రోజుల్లో విచారణ పూర్తి చేస్తాం**
* **జిల్లా ఆడిట్ అధికారి జయ శ్రీ**

గజ్వేల్ మే 15: మెప్మా రుణాల అవినీతిలో గజ్వేల్ మెప్మా అధికారులు, రిసోర్స్ పర్సన్ ల కీలక పాత్ర ఉన్నట్లు విచారణ అధికారి, జిల్లా ఆడిట్ ఆఫీసర్ జయశ్రీ తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ లోని మెప్మా మహిళా సంఘాలకు రుణాల మంజూరీలో జరిగిన అవకతవకలపై శ్యామల అనే మహిళ ఫిర్యాదుతో అడిషనల్ కలెక్టర్ గారిమ అగర్వాల్ ఆదేశాల మేరకు జిల్లా ఆడిట్ ఆఫీసర్ జయ శ్రీ గురువారం విచారణ ప్రారంభించారు. మొదటిరోజు విచారణ పూర్తయిన అనంతరం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడారు. మహిళా సంఘాల్లోని అమాయక మహిళలను రుణాలు ఇప్పిస్తామని మోసం చేసి మెప్మా ఆర్పీలు అధికారులే ప్లాన్ ప్రకారంగా డబ్బులు కాజేసినట్లు అర్థమవుతుందన్నారు. మెప్మా అధికారులకు బ్యాంకు అధికారులకు కూడా సహకరించినట్లు తాము గుర్తించామన్నారు. అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులందరికీ జరిగిన అన్యాయంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి న్యాయం చేస్తామన్నారు. ఇప్పటివరకు తాము చేసిన విచారణలో అమాయకమైన మహిళలను ఆసరాగా చేసుకుని బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించి ఆర్ పి తోపాటు మరొక మహిళ కూడా డబ్బులు కాదేశారని గుర్తించామన్నారు. మరో నాలుగు రోజులపాటు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి మహిళా సంఘాల సభ్యులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ విచారణలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, మెప్మా పీడీ హనుమంత్ రెడ్డి, అధికారులు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేలా
# కర్ణాటక తరహాలో రాష్ట్రంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల విధానం

* **17వ తేదీ వరకు సర్వేయర్ల నియామక దరఖాస్తుల స్వీకరణ**
* **రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



హైదరాబాద్ మే15( సమయం న్యూస్) : రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా భూ లావాదేవీలను సమర్ధవంతంగా పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి కర్ణాటక రాష్ట్రంలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఐదు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని తెలిపారు. ఇందుకోసం ఈ నెల 17వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ సర్వే శిక్షణా అకాడమీలో శిక్షణ ఇస్తామని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అమలు అవుతున్న లైసెన్స్‌డ్ సర్వే విధానంపై ఇటీవల సర్వే విభాగానికి సంబంధించిన ఇద్దరు ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడం జరిగిందని, ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కర్ణాటక రాష్ట్రప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్ పథకం 1999 లో కర్ణాటక ల్యాండ్ రెవెన్యూ చట్టంలో చేసిన సవరణలతో ప్రారంభమై, 200506 నుంచి అమలులోకి వచ్చిందని ఈపథకం ద్వారా భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యూటేషన్ స్కెచ్ (PMS) తయారుచేయబడుతుందని, ప్రీ రిజిస్ట్రేషన్ స్కెచ్‌తో కొనుగోలు చేయబోయే భూమి గురించి విస్తీర్ణం మరియు టైటిల్ వంటి స్పష్టమైన భూసరిహద్దు వివరాలు ఉంటాయని అధికారులు గురువారం నాడు మంత్రి గారికి వివరించారు. ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలో 6000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ,4000 మంది ప్రభుత్వ సర్వేయర్లు సేవలందిస్తున్నారని ఒక్కో లైసెన్స్‌డ్ సర్వేయర్ కు నెలకు సగటున 23 దరఖాస్తులు వస్తాయని దీని ద్వారా అతనికి నెలకు 25 వేల నుండి 30 వేల ఆదాయం వస్తుందని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిర్వహించి, రిజిస్ట్రేషన్ కు ముందు స్కెచ్ తయారుచేసి పోర్టల్లో అప్ లోడ్ చేస్తారు. వీరిపనులను ప్రభుత్వసర్వేయర్లు పరిశీలించి, సంబంధిత అధికారి (AD, S&LR) ఆమోదిస్తారు. ఈ పథకం ద్వారా భూ లావాదేవీలు మరింత సమర్థవంతంగా, శాస్త్రీయంగా సాగుతున్నాయని అధికారులు వివరించారు. దీనిపై మంత్రి గారు స్పందిస్తూ తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని , ఈ భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపధ్యంలో ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ విధానం అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఆయా మండలాల్లో భూలావాదేవీలు, భూ విస్తీర్ణాన్ని బట్టి సర్వేయర్లను నియమించాలని అధికారులకు సూచించారు. కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 20 ఏళ్ల క్రితం నియమితులైన సర్వేయర్లు కొనసాగుతునేఉన్నారని ఇక్కడ కూడా అదే విధానాన్ని అవలంభించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

## ఆచార్య డాక్టర్ మద్దెల ఆధ్వర్యంలో థియేటర్లో స్వీట్ల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15(సమయం న్యూస్): జగదేకవీరుడు అతిలోకసుందరి చిత్రం రీ రిలీజ్ అయిన సందర్భంగా కొత్తగూడెం విశ్వరూప థియేటర్లో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సినిమాను వీక్షించిన అనంతరం ప్రేక్షకులు అందరికీ స్వీట్లు పంచిపెట్టి ఆనందాన్ని సంబరంగా అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ జగదేకవీరుడు అతిలోకసుందరి చిత్రంలో నవరసాలు సమపాళ్లలో నిండుకున్నాయని ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి అద్భుతమైన అనిత సాధ్యమైన నటన అందరినీ అలరించే విధంగా ఉందని పేర్కొన్నారు. అతిలోక సుందరిగా శ్రీదేవి నటన అద్భుతంగా ఉందని చెప్పారు. నిర్మాత అశ్వనీ దత్ వైజయంతి బ్యానర్ నుండి వచ్చినటువంటి అరుదైన అపురూపమైన చిత్రమని కమర్షియల్ స్టార్ డైరెక్టర్ రాఘవేంద్రరావు అడుగడుగునా కనిపించే అద్భుతమైన దర్శకత్వ సారథ్యం ఎన్ని తరాలైనా ఎన్ని యుగాలైనా అద్భుతమైన మాధుర్యంతో ఎవర్ గ్రీన్ గా నిలిచిపోయే మాస్ట్రో మ్యాజిక్ ఇళయరాజా సుమధుర సంగీతం పాటలు ప్రముఖ చాయగ్రహకుడు విన్సెంట్ అద్భుతమైన ఫోటోగ్రఫీ చూపించారన్నారు. గంభీరమైన డైలాగులతో అద్భుతంగా విలనిజాన్ని పండించిన అమ్రిష్ పురి గొప్ప నటన పద్మశ్రీ అల్లు రామలింగయ్య బ్రహ్మానందం జనకరాజుల బృందం మధ్య నడిచే హాస్య సన్నివేశాలు ఈ చిత్రాన్ని అత్యున్నత స్థాయిలో నిలబెట్టినాయని ఆచార్య డాక్టర్ మద్దెల అభివర్ణించారు. ఈ సందర్భంగా మన మధ్యలో లేకపోయినా బ్యూటీ క్వీన్ శ్రీదేవి అద్భుతమైన నటనతో పాత్రలతో ఎన్నటికీ సజీవంగా మన హృదయాల్లో నిలిచిపోతారని పేర్కొన్నారు.



తిరిగి అద్భుతమైన క్వాలిటీతో ఈ చిత్రాన్ని అందించిన అశ్వనీ దత్ కి హృదయపూర్వక అభివందనాలు తెలుపుతున్నట్లు మద్దెల పేర్కొన్నారు. ఈ సినిమా ఆత్మీయ సంబరాల స్వీట్ల పంపిణీ వేడుకలో ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ తో పాటు గౌరవ అతిథిగా రాష్ట్ర చిరంజీవి సేవా సమితి ప్రధాన కార్యదర్శి బిల్సన్ బాబు, థియేటర్ మేనేజర్ మహేందర్, ఆచార్య డాక్టర్ మద్దెల బృందం నుండి మందా హనుమంతు, ప్రిన్సిపల్, దేవిలాల్, దుర్గా, రేవంత్, గణపతి వరలక్ష్మి, ఆకుల రజిత, సిద్దు, నవీన్ ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి భారీగా నిధుల కేటాయింపు

* **15 కోట్ల రూపాయలతో గల్లి గల్లికి సిసి రోడ్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

జిన్నారం, మే r15, సమయం న్యూస్ : పారిశ్రామికవాడగా పేరొందిన బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గురువారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం గత ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గల్లీలో సిసి రోడ్లు అంతర్గత మురుగు నీటి కాలువలు, ఇంటింటికి రక్షిత మంచినీరు అందించామని తెలిపారు. భవిష్యత్తులోనూ మున్సిపాలిటీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, హనుమంత్ రెడ్డి, అనిల్ రెడ్డి, కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.




## 100వ రోజుకు చేరిన డంప్ యార్డు ఉద్యమం

గుమ్మడిదల ,మే 15, సమయం న్యూస్ : గుమ్మడిదల మండలంలోని ప్యారానగర్, నల్లవల్లి గ్రామాలలో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా చేస్తున్న రిలే నిరాహార దీక్షల ఉద్యమం గురువారానికి వంద రోజులు పూర్తయింది. ఈ సందర్భంగా ప్యారా నగర్, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామవాసులు భారీ ఎత్తున తరలివచ్చి మండల కేంద్రమైన గుమ్మడిదలలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు పాల్గొని, రైతే దేశానికి వెన్నుముక అనే ప్రభుత్వం ఈ ప్రాంతంలో రైతు సంక్షేమాన్ని మరిచి పచ్చని పంట పొలాల మధ్యలో, స్వచ్ఛమైన అడవి ప్రాంతంలో డంప్ యార్డ్ నిర్మాణాన్ని చేపట్టిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి డంప్ యార్డ్ నిర్మాణాన్ని పూర్తిగా రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు, రైతులు మండల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలి

* **ప్రజల అంచనాలకు అనుగుణంగా సమర్థవంతంగా పని చేయాలి.**
* **భూ భారతి పైలెట్ మండలాలే రాష్ట్రానికి దిక్సూచి.**
* **రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు.**



నారాయణ ఖేడ్ మే 15,(సమయం న్యూస్) : ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికారులు సమర్థవంతంగా పనిచేసి.. అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు సూచించారు. ఓ వైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరోవైపు అవసరమైన పనులను కొనసాగించి బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగడం ద్వారా ఏ ప్రాంతమైన, జిల్లా, రాష్ట్రమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా పర్యటనకు తొలిసారిగా వచ్చిన సీ.ఎస్. ఇక్కడి కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి తో కలిసి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. సమీక్షలో సీ ఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన సమయంలో నెలకు 6 వేల కోట్ల ఖర్చు అయ్యేదని, ఇప్పుడు ఖర్చు 23 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. జిల్లాలు పెరిగాయని, ప్రజల అంచనాలు కూడా పెరిగాయని, అన్నింటిని బ్యాలెన్స్ చేయాలన్నారు. నారాయణ పేట జిల్లా చివర్లో వచ్చిందని, సీఎం జిల్లా కావడం కలిసి వస్తుందని, చేసింది బాగుందని, చేయాల్సింది చాలా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా అభివృద్ధి కంటికి కనబడాలి అన్నారు. 3.50 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 3.50 లక్షల మంది అంటే జనాభాలో ఒక శాతమే ప్రభుత్వ అధికారులం ఉన్నామని, ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. చిన్న జిల్లా కావడం, అందులో సీఎం జిల్లాగా ఉండటంతో అభివృద్ధి పనులు వేగవంతం చేసే అవకాశం ఉంటుందన్నారు. భూ భారతి చట్టం ఎంతో సులభతరమైనది. రాష్ట్రంలో ఎంపిక చేసిన నాలుగు పైలెట్ మండలాలలో జిల్లాలోని మద్దూరు మండలం కూడా ఒకటి. ఈ పైలెట్ మండలంలో భూ సమస్యలకు చూపించిన పరిష్కారం అన్ని మండలాలకు వర్తిస్తుందని, ఇక్కడ నేర్చుకున్న పాఠాలే రాష్ట్రమంతా అమలు చేస్తారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తర్వాతే పరిష్కారం కానిది అని నిర్ధారించి తిరస్కరించాలని సీ ఎస్ సూచించారు. రైతుల నుంచి ఎలాంటి నిరాశ ఎదురు కావొద్దని, చట్టం ప్రకారం ఏది చేస్తారో, ఏది చేయరో రైతులకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. చట్టాన్ని జాగ్రత్తగా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. నిధుల సమస్య ఏమీ లేదని, అనర్హులను ఎంపిక చేయవద్దన్నారు. (ఐ డీ ఓ సీ) జిల్లా నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సేకరణ ప్రక్రియ ను వేగిరం చేయాలన్నారు. ఆ పథకం ద్వారా మక్తల్, నారాయణ పేట, కొడంగల్ నియోజకవర్గాలలో లక్ష ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. జిల్లాలో రబీ, ఖరీఫ్ వరి సాగు వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వరితో పాటు జిల్లాలో తిన దగిన నూనె గింజల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ సీ ఎస్ కు తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని డీ ఇ ఓ గోవిందరాజులు తెలపగా సీ ఎస్ స్పందిస్తూ ఇంకా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎన్ మంచి కార్యక్రమం అని కానీ విన్నది పిల్లలకు అర్థం అవుతుందో లేదో తెలుసుకోవాలన్నారు. అవసరమైతే పిల్లల ఇంటికి వెళ్ళి వారి విద్యా నైపుణ్యాన్ని పరిశీలించాలన్నారు. చదవడానికి నేర్చుకోవాలని, నేర్చుకోవడానికి చదవాలని ఆయన వ్యాఖ్యానించారు. దిల్లీ, రాజస్తాన్ పాఠశాలలో విద్యా బోధనను పరిశీలిస్తే మనం ఏంచేయాలో తెలుస్తుందన్నారు. పిల్లలు ఏ స్థాయిలో ఉంటే ఆ స్థాయి లో పాఠాలు చెప్పాలని ఆయన తెలిపారు. కడ అభివృద్ధి పనులపై శాఖల వారీగా చర్చించి వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇంకా సమీక్షలో సన్న బియ్యం పథకం, రాజు యువ వికాసం, ప్రజారోగ్యం, మిషన్ భగీరథ, టి జీ ఈ డబ్ల్యూ ఐ డి సి, పోలీసు శాఖల ప్రగతి పనుల పురోగతికి సీ ఎస్ సలహాలు సూచనలు ఇచ్చారు. అంతకు ముందు ఆయా శాఖల నివేదికలతో కూడిన వివరాలను సీ ఎస్ కు పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా అధికారులు వివరించారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
www.samayamdaily.net





# మాకు దిక్కెవరు

- అడ్రస్ లేని మల్లన్న సాగర్ గ్రామాలు
- జీతాలు రాక పంచాయతీ కార్మికులు, తీరని గ్రామస్తుల కష్టాలు
- విలేకరులతో ఆవేదన వ్యక్తం చేసిన వేముల గట్టు గ్రామస్తులు

గజ్వేల్, మే 15: మల్లన్న సాగర్ ముంపు గ్రామాలకు అడ్రస్ కూడా ఇప్పటివరకు అధికారులు చెప్పడం లేదని, సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న మాకు దిక్కవరం అంటూ మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన వేముల గట్టు గ్రామ ప్రజలు వ్యక్తం చేశారు. గజ్వేల్ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని వేముల గట్టులో గ్రామ ప్రజలు, పారిశుద్ధ కార్మికులు గురువారం విలేకరులతో మాట్లాడారు. మల్లన్న సాగర్ లో ముంపుకు గురైన వేముల గట్టు, ఏటిగడ్డ కిష్టాపూర్, పల్లెపహాడ్, బ్రాహ్మణ బంజరుపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలను తొగుట మండలం నుండి ప్రభుత్వం తొలగించినట్లు అధికారులు వెల్లడించారని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ ను తమ గ్రామాల గురించి అడగగా, తమకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని చెప్పారన్నారు. అటు తొగుట మండలం నుంచి తొలగించబడి, ఇటు మునిసిపల్ లో విలీనం కాకపోగా ముంపు గ్రామాల అడ్రస్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం తాగునీరు విద్యుత్ దగ్గర సేవలను అందించడానికి ఇప్పటివరకు విధులు నిర్వహించిన పంచాయతీ కార్యదర్శులను సైతం జిల్లా అధికారులు వేరే ప్రాంతాలకు ట్రాన్స్ఫర్ చేశారని, ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు పేరుకు మాత్రమే ఉన్నా వారి ద్వారా ఎలాంటి నిధులు మంజూరు కానీ, పనులు కానీ జరగడంలేదని గ్రామస్తులు వాపోయారు. పునరావాస గ్రామాలలో ప్రజల జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు అందజేయడానికి అధికారులు ఎవరూ లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు తదితర సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఐదు నెలల నుండి జీతాలు రాక ద్వారా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ ను అడిగిన మంత్రి సంతకం చేస్తే గాని జీతాలు రావటం కరాకండిగా చెప్పేశారని పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు రాకపోవడంతో కుటుంబ భారం మోయలేకపోతున్నామని రోజు గడవడానికి కూడా ఇబ్బందిగా ఉంది అప్పులు చేయాల్సి వస్తుందని కార్మికుల వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా మంత్రి ఈ విషయంలో కల్పించుకొని మాకు వెంటనే జీతాలు చెల్లించేలా చూడాలని కోరారు. అలాగే గ్రామాలలో పెండింగ్ ఉన్న ప్లాట్లు, ప్యాకేజీలు వెంటనే ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని, కొన్ని ప్లాట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేసినా ప్లాట్లు మాత్రం అప్పగించడం లేదని వెంటనే అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్లాట్లు రాని వారంతా గజ్వేల్ పట్టణ ప్రజలకు కేటాయించిన డబుల్ బెడ్ రూంలో ఉండడంతో అక్కడి లబ్ధిదారులకు పునరావాసులకు నిత్యం గొడవలు జరుగుతున్నాయని, పునరావాసుల ప్యాకేజీలు అందిస్తే అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఒంటరి మహిళలు, 65 సంవత్సరాలకు పైబడి ఉన్న వృద్ధులకు కూడా ప్యాకేజీలు ఇవ్వాలని కోర్టు ఆదేశించినా గతంలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో వాటిని నిలిపివేశారని, వెంటనే వాటిని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో స్మశాన వాటికలు లేకపోవడంతో దహన సంస్కారాలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే స్మశాన వాటికలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు లక్ష్మాపూర్ కనకయ్య, నాయకులు కోట బిక్షపతి, పురుషోత్తం రెడ్డి మాల్ పటేల్, జహంగీర్, దాతర్పల్లి నర్సింలు, సిద్దిపేట ఎల్లం, పెద్ది బాలకిషన్, కనకా గౌడ్, దొడ్ల చందు, పోతుగంటి శీను, గణపురం నరసింహులు, వేముల గట్టు, ఎర్రవల్లి ఎడిగడ్డ కిష్టాపూర్, పల్లె పహాడ్, బ్రాహ్మణ బంజరుపల్లి, లక్ష్మాపూర్ తదితర గ్రామాల కార్మికులు కూడా పాల్గొన్నారు.



## అంబర్ పేట్ డివిజన్ నరేందర్ నగర్ లో పర్యటించిన కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్

అంబర్ పేట, మే, 15(సమయం న్యూస్) : అంబర్ పేట కార్పొరేటర్ స్థానిక విజయ్ కుమార్ గౌడ్ బస్తీ ప్రజలతో కలిసి నరేంద్ర నగర్ లో పర్యటించి స్థానికంగా డ్రైనేజీ సమస్య ఉండడంతో సంబంధిత సిబ్బందిని పిలిపించి డిసిల్టింగ్ పనులను చేయించి, స్థానికంగా మ్యాన్ హోల్స్ పాడైపోయినటువంటి స్థానంలో నూతన మాన్ హోల్స్ ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు తెలియజేసి, స్థానిక ప్రజలకు మంచినీటి సమస్య ఏమైనా ఉందా అని ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్, సిబ్బంది రాజేష్, స్థానిక ప్రజలు మరియు బిఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, చిన్న, నరేంద్ర చారి, భాస్కర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొంటున్న
# సుందరీమణుల పిల్లల మర్రి పర్యటనకు సర్వం సిద్ధం

- * మహబూబ్ నగర్ జిల్లాకే తలమానికం, భారత దేశంలో ప్రసిద్ధి గాంచిన పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని ప్రపంచ సుందరి పోటీదారుల పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- * జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



మహబూబ్ నగర్ మే15(సమయం న్యూస్) : మే 10 నుండి 31 వరకు హైదరాబాద్ లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల నేపథ్యంలో మే 16న ప్రపంచ సుందరీమణులు మహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రి పర్యటన క్షేత్రాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ డి. జానకి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. 22 దేశాల సుందరీమణులు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని చేరుకుంటున్న నేపథ్యంలో వారికి స్వాగతం పలకడం, పిల్లల మర్రిలో ఏర్పాటు చేసిన చారిత్రక కళాఖండాలు, శిల్ప కళలను తిలకించడం, దాదాపు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఉన్న మర్రి చెట్టు విశిష్టతలను సుందరీమణులకు వివరించేందుకు ఏర్పాట్లు , సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు పై సంబంధిత శాఖల అధికారులను దిశా నిర్దేశం చేశారు. ప్రపంచ సుందరీమణుల పిల్లల మర్రి పర్యటన అత్యంత ఆహ్లాదకరంగా సజావుగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ ప్రపంచ సుందరి మణుల పర్యటనకు వెయ్యి మంది పోలీస్ సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి.రాములు డి.ఎఫ్. ఓ సత్య నారాయణ, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, అర్.డి.ఓ నవీన్, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి పేదలకు వరం

- * దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

తోగుట. మే 15 (సమయం న్యూస్) తోగుట మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో సీఎం సహాయనిధి 13 మంది లబ్ధిదారులకు 6 లక్షల 25 వేల రూపాయల చెక్కులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అందించారు. తను మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుంది అని నిరుపేదల కోసం దుబ్బాక నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం చేశాము ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ చెరుకు విజయ్ ( అమర్) సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి, కొంగరి నర్సింలు, సోలిపేట ప్రసాద్ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి sc సెల్ అధ్యక్షులు లింగాల క్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, భాను, ప్రశాంత్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులు, ఎంపీడీవో లు కో ఆర్డినేషన్ తో వచ్చిన దరఖాస్తులను నాలుగు రోజుల్లో పరిశీలించి , ఎలిజిబుల్, నాన్ ఎలిజిబుల్ లిస్ట్ ను తయారుచేయాలి

- * దరఖాస్తులు పరిశీలన చేసి రోజువారీ నివేదిక సమర్పించాలి
- * జిల్లా పాలనాధికారి రాజర్షి షా



ఆదిలాబాద్ మే15( సమయం న్యూస్) : రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన పై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, బ్యాంక్ మేనేజర్లు, అధికారులతో గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటిడిఎ పిఓ ఖుష్బూ గుప్తా తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండల లెవెల్లో పరిశీలించిన దరఖాస్తుల వివరాలను సంబంధిత బ్యాంకులకు తదుపరి చర్య నిమిత్తం పంపాలని ఆన్నారు . జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద నమోదైన అన్ని దరఖాస్తులను పూర్తిస్థాయిలో బ్యాంకర్లు, ఎంపిడిఓ లు సోమవారం 19వ తేదీలోగా పూర్తిగా పరిశీలన జరపాలని అందుకు బ్యాంకర్లకు అనువుగా ఇద్దరు ఆపరేటర్లను నియమించి ఉదయం, సాయంత్రం షిఫ్ట్ వారీగా విధులు నిర్వహించడం జరుగుతుందని ఆన్నారు. రాజీవ్ యువ వికాసం కింద నమోదు కాబడిన దరఖాస్తుల సంఖ్య 48,296 ఇందులో నేటి వరకు 43,417 వేలు (డెస్క్ వెరిఫికేషన్) దరఖాస్తులను మండల స్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఇప్పటి వరకు బ్యాంకులకు పంపించిన దరఖాస్తులు 32,283. బ్యాంక్, ఎంపీడీవో ఆపరెటర్ల సహకారం తో వచ్చిన దరఖాస్తులను బ్యాంక్ మేనేజర్లు పరిశీలన ప్రక్రియ వేగవంతం చేసి సోమవారం లోగా జాబితాను అందించాలని ఆన్నారు. బ్యాంకుల ద్వారా జాబితా పూర్తయిన తరువాత ఎంపీడీవో లు ఫైనల్ జాబితా తయారుచేసి పంపాలని తెలిపారు. సమావేశం లో ED ఎస్సి కార్పోరేషన్ మనోహర్, సీఈఓ జితెందర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఉత్పల్ కుమార్, బ్రాంచ్ మేనేజర్ లు, మున్సిపల్ కమిషనర్, సీవీయన్ రాజు, ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఎంపిఓ లు, ఈ సమావేశం లో గూగుల్ మీట్ ద్వారా అన్ని మండలాల బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ సంక్షేమం విద్యా ప్రగతి పై పెద్దపీట


- * రాష్ట్ర మైనారిటీ చైర్మన్ తారిఖ్ అన్సారీ

మెదక్ మే 15(సమయం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ సాహబ్ కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల మొక్క అందించి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ ఛాంబర్ లో మైనారిటీ సంక్షేమం, విద్యా ప్రగతిని కమిషన్ సభ్యులు కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మైనారిటీ సంక్షేమ శాఖ కళాశాలలు, పాఠశాలల్లో పదవ తరగతి ఇంటర్మీడియట్ ఉత్తమ ఫలితాలు సాధించిన పోస్టర్స్ ను తెలంగాణ రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ మిస్టర్ తారిఖ్ అన్సారీ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మైనార్టీ సంక్షేమ అధికారి జమ్లా నాయక్ తో కలిసి ఆవిష్కరించారు.

# చెత్తతో నిండిపోయిన మురికి కాలువలు

: పట్టించుకోని అధికారులు





బోధన్ మండలం, మే 15 సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ మండలానికి చెందిన కల్దుర్కి గ్రామం 12వ వార్డులో డ్రైనేజ్ సమస్య తీవ్రంగా వ్యాపించింది. గత నెల రోజులుగా మురికి కాలువలు శుభ్రం చేయకపోవడంతో, చెత్తా చెదారం పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. చెత్త సమస్య వల్ల మురికి నీరు రోడ్లపైకి రావడం, దోమలు, ఈగలు విపరీతంగా పెరగడం వల్ల కాలనీవాసులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారు. ప్రజలు చెబుతున్న ప్రకారం, పంచాయతీ అధికారులు ఇప్పటివరకు స్పందించకపోవడం బాధాకరమని, తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మురికి కాలువల శుభ్రతను నిర్లక్ష్యం చేయడం వల్ల డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక వ్యాధులు పుట్టుకొస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు కోరుతున్నది ఒక్కటే - పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి, మురికి కాలువలను శుభ్రం చేయాలి. చెత్తను తొలగించి, గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. కాలనీలో పరిశుభ్రత నిర్వహణకు స్థానిక సంస్థలు బాధ్యత వహించాలని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు.

## కార్పొరేట్ కళాశాలలో ప్రవేశం కొరకు దరఖాస్తుల స్వీకరణ

- * జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15 సమయం న్యూస్: 202526 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ తో పాటు ఎంసెట్ కోచింగ్ (కార్పొరేట్) ప్రవేశం కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు పోటు రవీందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివి 10వ తరగతి వార్షిక పరీక్షలలో 7 జిపిఎ ఆపై ఫలితాలు సాధించిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఈబిసి, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులు ఈ నెల 17వ తేదీ నుండి 31వ తేదీ లోగా ఆన్లైన్లో www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 10వ తరగతిలో మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఈబిసి, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు ప్రవేశం కల్పించబడుతుందని, ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




## వృద్ధుల కోసం డే కేర్ సెంటర్ల ఏర్పాటు హర్షనీయం

* **సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15 సమయం న్యూస్: రాష్ట్రంలో వృద్ధుల కోసం ప్రతీ జిల్లాలో ఒక డే కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షులు, అడ్వకేట్ రాజలింగు మోతె అన్నారు. ఒంటరితనం, ఆరోగ్యంతో ఇబ్బంది పడుతున్న వృద్ధులకు డే కేర్ సెంటర్ల ద్వారా వారి చివరి క్షణం వరకు తోడు, నీడ దొరుకుతుందన్నారు.ఈ నిర్ణయం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిది లక్షల మంది సీనియర్ సిటిజన్స్ కు మేలు జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ స్వాగతిస్తుందన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

* **సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ఎన్. బలరామ్**
* **సింగరేణి ప్రధాన ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, 15 (సమయం న్యూస్): సింగరేణి ప్రధాన ఆసుపత్రిని గురువారం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రధాన ఆసుపత్రిలోని అత్యవసర వార్డుతో పాటు అన్ని వార్డులను ఆసుపత్రిలో ఉద్యోగులకు వైద్య సేవలు అందించే అన్ని విభాగాలను ఫార్మసీని తనిఖీ చేశారు. ఫార్మసీలో లభ్యమయ్యే మందుల వివరాలను ఫార్మసిస్ట్ లను వార్డులలో గల రోగుల వివరాలను సంబంధిత డాక్టర్లను నర్సులను అడిగి తెలుసుకొని రోగులతో వారి వారి అనారోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో వేచి ఉన్న కొందరు ఉద్యోగులు కుటుంబ సభ్యుల ద్వారా ఆసుపత్రిలో అందుతున్న సేవల పట్ల వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధముగా చికిత్స నిమిత్తమై వేచి ఉన్న మరి కొందరిని సందర్శించారు. అనంతరం బలరామ్, మాట్లాడుతూ సింగరేణి సింగరేణి సంస్థ కార్మికుల వారి కుటుంబ సభ్యుల ఆరోగ్యం సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని యాజమాన్యం ఎక్కడా కూడా ఖర్చుకు వెనుకాడక అత్యుత్తమ రీతిలో వైద్యం పౌష్టికాహారం అందిస్తుందని కార్మికులు వారి కుటుంబ సభ్యులు త్వరితగతిన కోలుకునే విధంగా అన్ని ఏర్పాట్లను చేస్తుందని తెలియజేశారు. సింగరేణి ప్రధాన ఆసుపత్రి సహా అన్ని ఏరియా ఆసుపత్రులను ఆధునీకరించామని అంతర్గత మెడికల్ ఆఫీసర్స్ ఇటీవల స్టడీ లీవ్ పై స్పెషలిస్ట్ కోర్స్ పూర్తి చేసుకొని వచ్చారని అన్ని స్పెషాలిటీ వైద్యులు అందుబాటులో ఉండేందుకు వీలుగా మరికొంత మంది స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించుకోబోతున్నాం అని ఉద్యోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించే దిశగా తీసుకున్న చర్యలలో భాగముగా ప్రాధమికముగా ఈ మధ్య కీళ్ల మార్పిడి ఆపరేషన్లను స్థానిక ఆసుపత్రులలోనే కూడా విజయవంతముగా నిర్వహించుకున్నామని తెలిపారు. అతి త్వరలో సింగరేణి సంస్థ హైద్రాబాద్ నందు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించటానికి ఏర్పాట్లను చేస్తున్నామని తెలిపారు. రోగులకు కావలసిన అన్నీ మందులను అందుబాటులో ఉండేలా చూడాలని ఉద్యోగులకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ కి సలహాలను సూచించారు. అత్యవసర వార్డు ను ఈఆర్(ఎమర్జెన్సీ రెస్పాన్స్ డిపార్ట్మెంట్)గా మార్చి లైఫ్ సేవింగ్ ప్రొసెడ్యూర్ అందేలా చూసి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏసిఎంఓలు ఎం.ఉష, సునీలా, సీనియర్ పిఓ మండల శ్రీనివాస్, అన్ని స్పెషలైజేషన్ల డాక్టర్లు, మెడికల్ సూపరింటెండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ అందగత్తెలకే... అసూయపుట్టేలా ఫ్యాషన్ షో

* **పోచంపల్లి సందర్శనలో ప్రత్యేక ఆకర్షణగా చేనేత వస్త్రాల ఫ్యాషన్ షో**

యాదాద్రి మే 15( సమయం న్యూస్) : ప్రపంచ అందగత్తెలే అచ్చెరువు పొందేలా... అసూయ పుట్టేలా భారతీయ నారిమణుల ఇక్కత్ చీరల ఫ్యాషన్ షో అద్భుతం గా సాగింది. సంప్రదాయం ఉట్టిపడేలా ధరించిన చేనేత, ఇక్కత్ వస్త్రాలతో ఆత్మవిశ్వాసం నింపుకున్న యువతులు అంపీ థియేటర్ వేదికగా జోష్ నింపారు. షో జరుగుతున్నంత సేపు ప్రపంచ అందగత్తెలు కళ్ళార్పకుండా చూస్తూ చప్పట్లు, కేరింతలతో ప్రోత్సహించారు. షో చివరలో ఫ్యాషన్ షో లో పాల్గొన్న యువతులను మిస్ వరల్డ్ కంటెస్టెంట్ లు కలసి అభినందించారు. స్థానికులు ఈ షో ను ఆసక్తిగా తిలకించారు. ఈ ఫ్యాషన్ షో స్థానికులకే కాదు.. అందగత్తెలకు సరికొత్త అనుభూతి మిగిల్చింది.

# రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

* **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 15 సమయం న్యూస్: రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాస్ రావు, హరికృష్ణలతో కలిసి పోలీసు, రవాణా, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని, మూల మలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని బోయపల్లి రోడ్ నుండి తాండూర్ వరకు, బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుండి హనుమాన్ విగ్రహం వరకు, నస్పూర్ లోని కృష్ణకాలనీ నుండి దొరగారిపల్లె వరకు సర్వీస్ రోడ్లు నిర్మించాలని, లక్షెట్టిపేటలోని ఆంధ్రబోర్ నుండి ఉత్కూర్ చౌరస్తా వరకు, కోటపల్లి మండలంలో, జన్నారం మండలంలో చింతగూడ, పొనకల్, బస్టాండ్ ప్రాంతాలలో, ఇందారం ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి ప్రమాదాల నివారణలో భాగంగా లైటింగ్, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా నుండి మేదరివాడ, టిటిడి కళ్యాణమండపం, రైల్వేస్టేషన్, లక్ష్మిటాకీస్ చౌరస్తా లలో సిగ్నల్స్, రేడియమ్స్ ఏర్పాటు చేయాలని, వారానికి ఒకరోజు వాహనాల విస్తృత తనిఖీలు చేపట్టాలని, జిల్లాలోని ప్రతి వైన్స్, బార్, రెస్టారెంట్ల వద్ద పార్కింగ్ స్థలము ఉండేలా చర్యలు తీసుకోవాలని, మార్కెట్ ఏరియాలో వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం: సరస్వతి నవరత్నమాల స్తోత్రంతో తొమ్మిది హారతులు..

* **ఓంకార హారతి..సర్వ దోష నివారిణి**
* **నాగ హారతి - సర్వదోషాని పోగొట్టి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తుంది**
* **పంచ హారతి - దీర్ఘాయుష్షు కు**
* **సూర్య హారతి రోగాలను మాపి ఆరోగ్యాన్ని ఇస్తుంది.**
* **చంద్ర హారతి - పాడి పంటలను, మన: శాంతినిస్తుంది.**
* **నంది హారతి - ధర్మ బుద్ధిని, శక్తిని, విద్య బుద్ధినిస్తుంది.**
* **సింహ హారతి. నాయకత్వాన్ని ధైర్యాన్నిస్తుంది.**
* **కుంభ హారతి -సంపదను ఇచ్చి, కోటి సుఖాలను అందిస్తుంది.**
* **నక్షత్ర హారతి - నిర్మలమైన మనస్సును, కీర్తిని అందిస్తుంది.**

పై హారతులు వారణాసి కాశీలో గంగా హారతి లుఇచ్చే 7 గురు పండితులచే చేయడం జరిగింది. దాదాపు అరగంటపాటు జరిగిన ఈ 9 హారతులు ఆహుతులను మైమరపింప చేశాయి.

# అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు

: **నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

* **ఎల్ ఆర్ ఎస్ గడువు పెంపు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనెల చర్యలు .**
* **టౌన్ ప్లానింగ్ అధికారుల తో సమీక్ష..**



వరంగల్ కార్పొరేషన్ మే15( సమ యం న్యూస్) : అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు:నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయం లో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో మేయర్ అనధికారిక లేఅవుట్లు వెలియకుండా చర్యలు, ఎల్ ఆర్ ఎస్ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుల సౌకర్యార్థం అనధికార ప్లాట్లు, లే అవుట్ల ను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం 25% రీబెట్ తో ఈ నెల 31 వరకు గడువును పొడగించిందని, ఈ సువర్ణ అవకాశాన్ని నగరవాసులు సద్వినియోగం చేసుకోవానెలా ప్రోత్సహించాలని అధికారులను సూచించారు. ఇప్పటివరకు 30,500 దరఖాస్తులు స్వీకరించడం ద్వారా రూ.130.50 కోట్ల ఆదాయం బల్దియా కు సమకూరుందని, రెగ్యులేషన్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు త్వరితంగా ప్రొసీడింగ్స్ అందజేయాలని ఆదేశించారు. గ్రేటర్ వరంగల్ నగరంలో అనధికారిక లేఅవుట్లు వెలియకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు నిత్యం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ ఏసీపీలు రజిత ఖలీల్ శ్రీనివాస్ రెడ్డి టి పి ఎస్ ఏర్షాద్ తదితరులు పాల్గొన్నారు

## సఫిలగూడ చెరువు పూర్తి స్థాయి అభివృద్ధికి నిధులు కేటాయించాలి



హైదరాబాద్ మే 15(సమయం న్యూస్) : ఈరోజు మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్ జి.హెచ్.ఎం.సి ప్రధాన కార్యాలయంలో కమీషనర్ కర్ణన్ గారిని కలిసి సఫిలగూడ చెరువు కు పూర్తి స్థాయిలో లో నిధులు కేటాయించాలని కోరడం జరిగింది. HMDA సహకారం తీసుకొని, మురుగు నీటి మార్లింపు, చుట్టూ బండ్, గుర్రపు డెక్క, బోటింగ్ తదితర అభివృధి కోసం ప్రణాళిక రూపొందించాలని కోరడం జరిగింది. స్పందించిన కమీషనర్ కర్ణన్ HMDA కమీషనర్ తో సైతం చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# విద్యుత్ ఘాతానికి గురై బోధన్‌లో అసిస్టెంట్ లైన్మెన్ మృతి

* **కుటుంబంలో, గ్రామంలో అలుముకున్న విషాద ఛాయలు**



బోధన్ మండలం, మే 15 సమయం న్యూస్ : బోధన్ మండలంలోని రాజీవ్ నగర్ తాండ గ్రామంలో విద్యుత్ ఘాతం ఘటనలో ఒక అసిస్టెంట్ లైన్మెన్ ప్రాణాలు కోల్పోయారు. గురువారం చోటుచేసుకున్న ఈ విషాదకర ఘటన గ్రామంలో తీరని బాధను మిగిల్చింది. పోలీసుల వెల్లడించిన వివరాల ప్రకారం, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి గ్రామానికి చెందిన మహేందర్ (36) విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్మెన్ గా పనిచేస్తున్నారు. విధుల నిర్వహణలో భాగంగా విద్యుత్ మరమ్మతులు చేపడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోవడంతో వెంటనే బోధన్ లోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. మెరుగైన వైద్యం నిమిత్తం నిజామాబాద్ లోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో తుది శ్వాస విడవడం జరిగింది. ఈ ఘటనతో మహేందర్ కుటుంబంలో, గ్రామంలో విషాదఛాయలు అలమించాయి. తన కుటుంబానికి తను ఒక్కడే మగదిక్కు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఒకరు ఆరు సంవత్సరాలు, మరొకరు రెండు సంవత్సరాల వయస్సు కలిగిన మగ పిల్లలు. ఇట్టి విషయమై బోధన్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. కుటుంబంలో ఆర్థిక స్థితి గమనించి ప్రభుత్వ అధికారుల నుండి తగిన పరిహారం అందించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# బీజేపీ పట్టణ నూతన కమిటీ ఎన్నిక...

* **రానున్న ఎన్నికల్లో మున్సిపల్ చైర్మన్ పదవి ధ్యేయంగా కమిటీ కార్యాచరణ, 34 మంది సభ్యులతో బలమైన కమిటీ ఏర్పాటు**




బోధన్ పట్టణం, మే 15, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ బీజేపీ శాఖలో నూతన కార్యవర్గ సభ్యులను నియమిస్తూ అధికారిక ప్రకటన వెలువడింది. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్ కులచారి నేతృత్వంలో, రాష్ట్ర నాయకులు వడ్డీ మోహన్ రెడ్డి, మెడపాటి ప్రకాశ్ రెడ్డి సహకారంతో ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. బోధన్ బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మారోజు సుధాకర్ చారి, పట్టణ అధ్యక్షులు పసుపులేటి గోపి కిషన్ 34 మంది సభ్యుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డులలో బిజెపి అభ్యర్థిని ఎంపిక చేసి మున్సిపల్ చైర్మన్ దక్కించుకుంటామని గత జిహెచ్ఎంసి, నిజామాబాద్ కార్పొరేషన్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో ఓట్లను చూసినట్లయితే బిజెపి ఔట్ బ్యాంకింగ్ చాలా పెరిగిందని బిజెపి పార్టీ పట్ల ప్రజలకు విశ్వాసం ఉండటంతోనే ఇంతటి మెజార్టీను సాధించడం జరిగిందని దాన్ని దృష్టిలో పెట్టుకొని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీలకు గట్టి పోటీగా నిలిచి చైర్మన్ పదవిని దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తూ, స్థానిక సంస్థల్లో కూడా బిజెపి పార్టీ గెలుపు దిశగా ప్రతి కార్యకర్త పనిచేయడం జరుగుతుందని అన్నారు. బిజెపి నూతన కమిటీ, పాత కమిటీ సభ్యులతో, బిజెపి శ్రేణులతో అందరం ఐకమత్యంగా ఉండి ముందుకు సాగి ఫలితాలను సాధించడం జరుగుతుందని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త పనిచేస్తామని అన్నారు. అలాగే మిగతా పార్టీల నుండి కూడా నాయకులు బిజెపికి వలస రావడానికి ఎదురుచూస్తున్నారని వారిని సాదరంగా స్వాగతం పలుకుతామని అన్నారు. మోడీ నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఎంపీ అరవింద్ ప్రజల మద్దతుతో పార్టీకి విశ్వాసాన్ని తీసుకువచ్చాయని పేర్కొన్నారు. అనంతరం కమిటీ వివరాలను తెలిపారు. ఉపాధ్యక్షులు యోగిరాజ్ వైద్య జోర్రిగల రవీందర్, గొడుగు దివ్య ధర్మపురి, గాదే సందీప్ ప్రధాన కార్యదర్శులు గా రాజులదేవి పవన్ కుమార్, మీర్జాపురం అరవింద్, కార్యదర్శులు నిమ్మ శ్రీనివాస్, గంగుల శ్రీకాంత్, పుటాన్కర్ భార్గవి స్వప్నిల్, దేవుకట్టే శివరాజ్, కోశాధికారి పప్పుల స్వర్ణలత వేణు ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గొడుగు ధర్మపురి, గౌతమ్ గౌడ్, కందికట్ల శ్రీనివాస్, గంగాధర్, చింతాకుల లోకేష్ గౌడ్, సాగర్ గౌడ్, నంద కిషోర్ అప్పా తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ కమిటీతో బోధన్ బీజేపీలో నాయకత్వానికి కొత్త ఉత్సాహం ఏర్పడిందని వారు తెలిపారు.

## సిఎస్ఆర్ నిధులతో 40 చెరువుల అభివృద్ధి

* **జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్**



విజయనగరం, మే 15(సమయం న్యూస్) : చంపావతి నదీపరీవాహక ప్రాంతంలో సిఎస్ఆర్ నిధులతో 40 చెరువుల పునరుద్దరణకు ప్రణాళికను సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. యాక్సిస్ బ్యాంకు సిఎస్ఆర్ నిధులతో ధాన్ ఫౌండేషన్ ద్వారా ఈ పనులు జరుగుతాయని, ఈ మేరకు జిల్లా యంత్రాంగానికి ప్రతిపాదన వచ్చిందని తెలిపారు. వారం రోజుల్లో ఎంఓయు జరుగుతుందని, వెంటనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ధాన్ ఫౌండేషన్ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్‌లో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. చంపావతి నది పరీవాహక ప్రాంతంలోని నెల్లిమర్ల, గరివిడి, గుర్ల, మెరకముడిదాం మండలాల్లో 40 చెరువుల పునరుద్దరణ, అభివృద్దికి ధాన్ పౌండేషన్ ముందుకు వచ్చిందని తెలిపారు. ఐదేళ్లపాటు అమలు జరిగే ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు రూ. 15 కోట్లు వరకు ఖర్చు చేసి, చెరువులను అభివృద్ది చేయనున్నారని తెలిపారు. తొలిదశలో ఈ ఏడాది ఎంపిక చేసిన 40 చెరువుల్లో పూడికను తొలగించి, గట్టును బలోపేతం చేసి మొక్కలు నాటాలని, చెక్‌డ్యామ్‌లను నిర్మించాలని చెప్పారు. ఆయా చెరువుల ఆయుకట్టుదారుల సంఘం ఆధ్వర్యంలోనే ఈ పనులు జరుగుతాయని చెప్పారు. సంస్థ ఎంపిక చేసిన చెరువులను పరిశీలించి, అభివృద్దికి ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్ ఫౌండేషన్ ప్రతినిధులు అనిల్, లోకేష్, రాంకుమార్ మాట్లాడుతూ, తమ సంస్థ గురించి, చేపట్టబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ఎంపిక చేసిన నాలుగు మండలాల పరిధిలో 235 గ్రామాలు ఉండగా, చంపావతి నది పరీవాహక ప్రాంతంలో 168 గ్రామాలు ఉన్నాయని, వీటిలో 40 గ్రామాలను తాము ఎంపిక చేశామని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఓ పి.బాలాజీ, జెడ్‌పి సిఇఓ బివి సత్యనారాయణ, డ్వామా పిడి శారదాదేవి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, పిఆర్ ఎస్ఈ ఎం.శ్రీనివాసరావు, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, ఇరిగేషన్ ఎస్ఈ స్వర్ణకుమార్, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ సందర్భంగా
# సమస్యల పరిష్కారానికి ఎంఐఎం పార్టీ వినతిపత్రం

– **బోధన్ సబ్ కలెక్టర్‌కు వినతి**

బోధన్ పట్టణం, మే 15, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో గురువారం రోజు రానున్న బక్రీద్ పండగ దృష్ట్యా ఏఐఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో కు, పట్టణ సీఐ వెంకట్ నారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం పట్టణ శాఖ అధ్యక్షుడు ఇలియాజ్ అలీ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బక్రీద్ పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని, అయితే పండుగ సందర్భంలో కొంతమంది అనుమతులతో తరలిస్తున్న ఎద్దులను, మేకలను అడ్డుకుంటూ వాహనాలను అడ్డగించడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇలాంటి సంఘటనలను అరికట్టేందుకు ఆ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. అలాగే పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, ప్రజలకు సమాచారం అందించాలనే సూచనను కూడా వినతిపత్రంలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం పట్టణ



కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పిస్తూ రైతులను ప్రోత్సహిస్తుంది

* **రాష్ట్ర చీఫ్ సెక్రటరీ కే .రామకృష్ణ రావు**

వికారాబాద్ మే 15( సమయం న్యూస్) : రైతులు పండించిన పంటకు మద్దతు ధరను కల్పిస్తూ ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా పర్యటనలో భాగంగా పరిగి మున్సిపాలిటీ పరిధిలోని సుల్తాన్పూర్ లో డీసీఎంఎస్ ద్వారా చేపడుతున్న వరి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి.ఎస్. చౌహన్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ల తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేపట్టాలన్నారు. వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాడిపత్రిలు, గోనె సంచులు, మంచి సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు. వరి కొనుగోలు చేసిన రైతులకు సమయానుకూలంగా రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలని అధికారులకు సూచించారు. వరి ధాన్యానికి మద్దతు ధర చెల్లించాడు తో పాటు, రైతులు సన్న రకం వారిని పండించి ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ ను కూడా పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య సంరక్షణ
# సేవలను అందించడానికి కార్యచరణ

* **ఆరోగ్య మిత్ర సేవలు మెరుగ్గా ఉండాలి**
* **అదనపు కలెక్టర్ డాక్టర్ జి ముకుంద రెడ్డి**
* **ఆరోగ్య శ్రీ పథకంలో ఆరోగ్య మిత్రలది కీలక పాత్ర అని అదనపు కలెక్టర్ రెవిన్యూ డాక్టర్ జి ముకుంద రెడ్డి అన్నారు.**



గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆసుపత్రుల సూపర్డెంట్లు, ఆరోగ్య మిత్రులతో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందే దిశగా ఆరోగ్య మిత్రలు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక వసతులు కల్పనతో పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు లలో సరిపడా ఆరోగ్య మిత్రులను భర్తీ కై పరిశీలన చేయడం జరుగుతుందని ఉన్నారు. సాధారణ కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్కువగా జరుగుతున్నాయని అలాగే వివిధ వ్యాధులకు సంబంధించిన పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రస్తుత ఆరోగ్య సంరక్షణ సేవలను అంచనా వేయడం, కార్యాచరణ సవాళ్లను గుర్తించడం మరియు మెరుగైన సామర్థ్యం మరియు రోగి సంరక్షణ కోసం వాటాదారుల మధ్య సమన్వయాన్ని పెంచడం ఈ సమావేశం యొక్క ప్రాథమిక ఎజెండా. 62 కార్పొరేట్ ఆసుపత్రులు మరియు 32 ప్రభుత్వ ఆసుపత్రులు, వీటిలో 18 తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు ఉన్నాయి. ఈ ఆసుపత్రులలో, కేవలం 9 మాత్రమే ప్రస్తుతం యాక్టివ్‌గా ఉన్నాయని, మిగిలినవి నిష్క్రియంగా ఉన్నాయని గుర్తించబడిందని తెలిపారు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద జాబితా చేయబడిన 1,835 విధానాలతో అన్ని వాటాదారులను పరిచయం చేయడానికి సామర్థ్య నిర్మాణం మరియు క్రమం తప్పకుండా శిక్షణా కార్యక్రమాల ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ నొక్కి చెప్పారు. సర్వీస్ డెలివరీ మెకానిజమ్‌ను బలోపేతం చేయడంలో భాగంగా, డేటా ఎంట్రీ ఆపరేటర్లు అందుబాటులో లేని సౌకర్యాలలో ముందస్తు అనుమతి అభ్యర్థనలను పెంచడానికి ఆరోగ్యమిత్రలను ఉపయోగించుకోవాలని ఆయన ఆదేశించారు. 2025 జనవరి నుండి ఏప్రిల్ వరకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల నెలవారీ పనితీరు డేటాను కూడా ముకుంద రెడ్డి సమీక్షించారు, ప్రభుత్వ ఆసుపత్రులు మొత్తం 65,150 మంది రోగులకు సేవలందించగా, ఈ కాలంలో ప్రైవేట్ ఆసుపత్రులు 23,985 కేసులను నిర్వహించాయని గుర్తించారు. ఈ పథకంలో వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి నిష్క్రియ టివివిపి ఆసుపత్రులపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య పథకం యొక్క అన్ని లబ్ధిదారులకు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణకు సమాన ప్రాప్యతను నిర్ధారించడానికి పాల్గొనే వారందరి మధ్య సహకారాన్ని పెంచాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో మెరుగైన సమన్వయం మరియు సమర్థవంతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి కార్యాచరణ వ్యూహాలను రూపొందించలన్నార. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోఆర్డినేటర్ హాస్పిటల్స్ డాక్టర్ రాజేంద్రనాథ్, డిస్టిక్ కో ఆర్డినేటర్ ఆరోగ్యశ్రీ డాక్టర్ సాయి నారాయణ గౌడ్, డిస్టిక్ మేనేజర్ ఆరోగ్యశ్రీ మహబూబ్ బాషా, వివిధ ఆసుపత్రుల సూపర్డెంట్లు, ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ నగరంలో ఈడీ దాడుల కలకలం..

హైదరాబాద్ నగరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాడులు కలకలం రేపాయి. ముంబై టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్న నగరానికి చెందిన వైఎస్ రెడ్డి ఇంటిపై ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. హైదరాబాద్, ముంబైలలోని ఆయనకు సంబంధించిన 13 ప్రాంతాలలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో ఈడీ అధికారులు దాదాపు రూ. 23.5 కోట్ల విలువైన బంగారం, వజ్రాలు, రూ. 8.6 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. వైఎస్ రెడ్డి ముంబైలో 41 భవనాలకు అక్రమంగా అనుమతులు మంజూరు చేశారనే ఆరోపణలపై ఇప్పటికే ఈడీ కేసు నమోదైంది. బిల్డర్లతో కుమ్మక్కై ఆయన అనధికారికంగా అనుమతులు ఇచ్చి భారీగా డబ్బులు వసూలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువ గల అభివృద్ధి పనులు పూర్తి చేశాం

* **రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు**
* **కార్పొరేషన్ పరిధిలో 45 కోట్లతో నూతన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం**
* **పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేలా నూతన వాహనాలు పరికరాల కొనుగోలు**
* **రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి, మే 15: (సమయం న్యూస్) : గత సంవత్సర కాలం రామగుండం నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 15వ ఆర్థిక సంఘం ద్వారా 9 కోట్ల 64 లక్షల రూపాయలు, ఎల్.ఆర్.ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద 84 లక్షల రూపాయలు,y 14వ ఆర్థిక సంఘం క్రింద 50 లక్షల రూపాయలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 45 కోట్ల రూపాయలు, ప్రత్యేక అభివృద్ధి కింద కోటి 84 లక్షల రూపాయలు, వరద సహాయ నిధుల కింద 65 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేసామని అన్నారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు నూతన డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని , మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగించి 80 లక్షల రూపాయలతో 8 ట్రాక్టర్లు, 65 లక్షల 50 వేల రూపాయలతో 8 ట్రాలీలు, 47 లక్షల రూపాయలతో 5 ట్రాక్టర్ విత్ ట్రాలీలను, 76 లక్షల రూపాయలతో 2 జేసిబి లను మెరుగ్గా పారిశుధ్యం నిర్వహించేందుకు కొనుగోలు చేశామని తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి కోసం 4 లక్షల 50 వేలు ఖర్చు చేశామని అన్నారు. 83 లక్షల రూపాయలతో డ్రై రిసోర్స్ కేంద్రం, 5 ఇంక్లైన్ కాలనీ వద్ద కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

# M O V I E  T I M E

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD.
PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net
Mobile No. 98660 19778, 89789 60131.